జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 14 డిసెంబర్ 2025 పేజీలు : 14




2 లో..



నేడు రెండవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్!

## రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు

# పటిష్ట భద్రత ఏర్పాట్లు

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు

దామరచర్ల లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్



మిర్యాలగూడ, డిసెంబర్ 13,( ప్రజాజ్యోతి ): జిల్లాలో రెండవ విడత ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ అన్నారు.శనివారందామరచర్ల మండల కేంద్రంతో పాటు వాడపల్లి మిర్యాలగూడ మండలంలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడ భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మొత్తం 10 మండలాల్లోని 282 గ్రామ పంచాయితీలలో 2418 పోలింగ్ కేంద్రాలలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు...మిగతా 2లో

## కృష్ణమ్మ ఒడిలో పర్యాటకులకు ప్రత్యేక అనుభూతి

నాగార్జునసాగర్ టు శ్రీశైలం లాంచీ యాత్ర

మూడోసారి పర్యాటకులతో బయలుదేరిన లాంచీ

పకృతికి ప్రేమికులకు

కనువిందు దృశ్యాలు



9 లో..

## గుండె ఆగిన వారికి సీపీఆర్ రక్ష: డా. అభిరామ్

స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన

2



## యాదగిరీషుని సన్నిధిలో నృత్య ప్రదర్శన ..

యాదగిరిగుట్ట13(ప్రజా జ్యోతి)

యాదగిరిగుట్ట కొండ పైన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా తేదీ శ్రీ దత్త సంగీత నృత్య కళాశాల. వారిచే సంగీత నృత్య కార్యక్రమం నిర్వహించబడింది.



## కొండపైన పోలీస్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన ఆలయ ఈవో వెంకట్రావు..

యాదగిరిగుట్ట డిసెంబర్ 13(ప్రజా జ్యోతి):ఈఓ కొండపైన పోలీస్ కంట్రోల్ రూమ్‌ను పరిశీలించి, అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పర్యవేక్షణ విధానాన్ని సమీక్షించారు. అనంతరం సిసి కెమెరాల నందు బస్ స్టాండ్ ప్రాంతం మరియు ప్రసాద వితరణ జరుగుతున్న ఆలయ ఎగ్జిట్ ద్వారం ప్రాంతం పర్యవేక్షించారు.ఈ ప్రాంతాల్లో భక్తుల రద్దీ నియంత్రణ ఏర్పాట్లను గమనించి, అక్కడ ఉన్న సమస్యలను గుర్తించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సజావుగా దర్శనం మరియు ప్రసాద వితరణ జరిగేలా సంబంధిత విభాగాలకు తగిన ఆదేశాలు జారీ చేశారు.జారీ చేసిన ఆదేశాలను తక్షణమే అమలు చేసి, నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఈఓ ఆదేశించారు.



# నేడు రెండవ విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్!

**మండలంలో రెండవ విడతలో 24 గ్రామాలు**

**4 గ్రామ పంచాయతీలు 66 వార్డులు ఏకగ్రీవం**

**1 గ్రామ పంచాయతీ ఎన్నిక రద్దు**

**20 గ్రామపంచాయతీలకు ఎన్నికలు**

**సర్పంచ్ బరిలో 62 మంది ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు పోలింగ్మధ్యాహ్నం 2 గంటల తరువాత కౌంటింగ్ఫలితాలు వెల్లడి,ఉప సర్పంచ్ ఎన్నిక**

**హాలియా,డిసెంబర్13(ప్రజా జ్యోతి)**

రెండవ విడత ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా ఆయా కేంద్రాల వద్దకు శనివారం సాయంత్రమే ఎన్నికల సిబ్బంది సామాగ్రితో చేరుకున్నారు.రెండవ విడతలో మండల వ్యాప్తంగా 24 గ్రామపంచాయతీలు ఎన్నికలు జరగాల్సి ఉండగా వీటిలో 4 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి.పేరూరు గ్రామ పంచాయతి ఎన్నిక రద్దయింది. మిగతా 20 గ్రామ పంచాయతీల్లో ఆదివారం పోలింగ్ జరగనుంది. పోలింగ్ కోసం అది కారులు అన్ని ఏర్పాట్లు చేశారు.ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు.ఈ క్రమంలోనే ఓటర్లు ఉదయమే కేంద్రాల వద్దకు చేరుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.కాగా1 గంటకు పోలింగ్ ముగిసిన తర్వాత పోలింగ్ సిబ్బంది లంచ్ పూర్తి చేసుకుని 2 గంటలకు కౌంటింగ్ నిర్వహించనున్నారు.కౌంటింగ్ తర్వాత



అక్కడే ఫలితాలు వెల్లడించి,ఆ తరువాత ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ కూడా పూర్తి చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఓటర్లు ఏదైనా ప్రభుత్వం గుర్తించబడిన గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రానికి రావాలని అధికారులు సూచిస్తున్నారు.ఎన్నికలవేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి డీఈవో బిక్షపతి ఎంపీడీవో సుజాత, తహసిల్దార్ రఘు,సీఐ సతీష్ రెడ్డి, ఎస్ ఐ సాయి ప్రశాంత్,ఎంఈఓ ముచ్చర్ల శ్రీనివాస్,ఆర్ ఐ నవీన్ కుమార్,పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సర్పంచికి సన్మానం

ఆలేరు డిసెంబర్ 13 ప్రజా జ్యోతి స్థానిక ఎన్నికలలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన పసుల సతీష్ రెడ్డి అత్యధిక మెజార్టీతో సర్పంచిగా గెలువగా శనివారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వారికి శు భాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చందు, కొరుటూరు బిక్షపతి, సతీష్, మోతి తిరుపతి తదితరులు పాల్గొన్నారు



# గుండె ఆగిన వారికి సీపీఆర్ రక్ష: డా. అభిరామ్

## స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిపిఆర్ పై అవగాహన

**కోదాడ టౌన్ ,డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):**





అత్యవసర వైద్య సేవల్లో ముఖ్యంగా గుండె ఆగిపోయిన వ్యక్తికి మళ్లీ ప్రాణం పోసే శక్తి కేవలం సీపీఆర్కే ఉందని డాక్టర్ అభిరామ్ తెలిపారు. శనివారం కోదాడ పట్టణంలో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సిపిఆర్ పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ శ్వాస ఆగినప్పుడు వెంటనే స్పందించి సీపీఆర్ చేస్తే మృత్యు అంచుకు వెళ్లిన వ్యక్తిని తిరిగి తీసుకురావచ్చని అన్నారు. సిపిఆర్ ఏ విధంగా చేయాలో ప్రత్యక్షంగా చేసి చూపించారు. స్వర్ణ భారతి ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవలను ఆయన అభినందించారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ, రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సమన్వయకర్తలు వెంపటి వెంకట రమణ, ఓరుగంటి ప్రభాకర్ సభ్యులు చిట్టిప్రోలు నారాయణ, కందిబండ నాగేశ్వర రావు, అర్వపల్లి హన్మంతరావు తదితర ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు**

**ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు**

**దామరచర్ల లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్**

(మొదటి పేజీ తరువాయి)

జరగనున్నా యన్నారు. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో, ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి



ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకునుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ వివరించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి,నిఘా కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికలలో అల్లర్లు సృష్టించిన రౌడీ షీటర్లు, ట్రిబుల్ మంగ్లర్స్ ను బైండవర్ చేయడం జరిగిందని అన్నారు.గ్రామాల్లో ఎన్నికల సమయంలో ఎవరైనా ఎన్నికల ప్రక్రియకు,శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, గొడవలు, అల్లర్లు సృష్టించినా ఎట్టి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలకు కట్టుబడి ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో ఒక్క సారి కేసులు నమోదు అయితే భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు గురవు తారని అన్నారు.జిల్లా ప్రజలు ఎలాంటి అభద్రతా భావానికి లోను కాకుండా మీ ఓటు హక్కును వినియోగించకోవాలని ఎస్పీ సూచించారు.ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, 100 మీటర్ల వద్ద,200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలన్నారు. ప్రజల అనవసరంగా గుంపులుగా ఉండరాదని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు.ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని కోరారు.ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు,ర్యాలీలకు అనుమతి లేదని, బాణాసంచా కాల్చడం, డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, సిఐ పి ఎన్ డి ప్రసాద్,ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.



# ఉప సర్పంచులు వీరే

**నార్కట్ పల్లి, డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి ):**

మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరగక ఉప సర్పంచ్ అభ్యర్థులుగా వివరాలు ఇలా ఉన్నాయి. అక్కినపల్లి మిడిదొడ్డి లక్ష్మమ్మ, అమ్మనబోలు దండ సునీత, ఏపీ లింగోటం కొరివి శంకర్, ఔరవాణి శివరాత్రి వెంకన్న, బాజకుంట గద్దపాటి సౌందర్య, బెండలపహాడ్ బొబ్బల జానీ, బ్రాహ్మణ వెల్లంల నల్లబోతు సత్తయ్య, చెరువుగట్టు ఆమన గంటి జలంధర్ రెడ్డి, చిన్న నారాయణపురం ఊదరి లింగస్వామి, చిన్న తుమ్మల గూడెం కొంతల శ్వేత, చిప్పలపల్లి పనస ధనుంజయ, గోపలాయపల్లి ఏరుగళ్ల మమత, జువ్వి గూడెం చొప్పరి సుకన్య, కొండపాక ని గూడెం మేక వెంకట్ రెడ్డి, మాధవ ఎడవెల్లి పైళ్ళ శ్రీనివాస్ రెడ్డి, నక్కలపల్లి డెంకల మల్లమ్మ, నెమ్మాని వంగాలఅనూష, పల్లెపాడు గంగుల దిలీప్ రెడ్డి, పోతినేని పల్లి -ఆది మల్ల లక్ష్మి, షాపల్లి గోలి సాగర్ రెడ్డి, తిరుమలగిరిబోడ స్వప్న, తొండ్లాయి ఎలుక కవిత, ఎల్లారెడ్డిగూడెం వద్దే అంజమ్మ, ఏనుగుల దొరి పులిజాల ప్రవంతి ఉప సర్పంచ్లుగా ఎన్నికయ్యారు. నార్కట్ పల్లి ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది.

# నెమ్మని సర్పంచ్ గా కర్నాటి వెంకన్న గౌడ్



**నార్కట్ పల్లి, డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి ):**

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి, మండలం నెమ్మాని గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా కర్నాటి వెంకన్న గౌడ్ ఎన్నికయ్యారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఉయ్యాల సైదులు, రూపని వెంకన్నలపై 3 16ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

# నరసమ్మ కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం

**నార్కట్ పల్లి, డిసెంబర్ 13( ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలోని చోలేటి ప్రసాద్ తల్లి నరసమ్మ అకాల మరణం తో మృతి చెందారు. వారికి పూలమాలవేసి అనంతరంవారి కుటుంబ సభ్యులు పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం నార్కట్ పల్లి నూతన సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ బోయిన శ్రీనివాస్, కల్లూరు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సేవకై మీ ముందుకు వస్తున్నా? ఆశీర్వదించండి

## అంబాలలో జక్కుల రాణమ్మ యాదయ్య ఇంటింటి ప్రచారానికి విపరీత స్పందన



గుండాల, డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి):అంబాల గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ బలపరిచిన జక్కుల రాణమ్మ యాదయ్య శనివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలిసి ఆమెకు గ్రామస్తుల నుండి మంచి ఆదరణ లభించింది.రాణమ్మ యాదయ్య మాట్లాడుతూ"అంబాల అభివృద్ధే నా లక్ష్యం? గ్రామ సేవకై మీ ముందుకు వచ్చాను. ఆశీర్వదిస్తే గ్రామాన్ని ప్రగతి మార్గంలో నడిపిస్తాను" అన్నారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు చేస్తానని యువతకు క్రీడా ప్రాంగణం నిర్మిస్తానని గ్రామంలోని గంగా దేవుని గుడి దగ్గర సీసీ రోడ్డు అభివృద్ధిగ్రామస్తుల సహకారంతోరోడ్లు వేయిస్తానని, మంచినీటి సమస్యలకు పూర్తి పరిష్కారంప్రతి వీధికి అవసరమైన వీధిలైట్లు ఏర్పాటు చేస్తానిప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టిప్రభుత్వ నిధులను పూర్తి పారదర్శకతతో వినియోగించడంపై హామీ"మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించండి.అంబాల గ్రామ అభివృద్ధి నా బాధ్యత!" అని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీగా పాల్గొని ఊరంతా ఎన్నికల వాతావరణాన్ని వేడెక్కించారు.

# విశ్వ విద్యాలయాల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి :ఎస్ఎఫ్ఐ

## మహాత్మా గాంధీ యూనివర్సిటీ అభివృద్ధి కీ ప్రభుత్వం కృషి చేయాలి దామెర కిరణ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు




**నార్కట్ పల్లి, డిసెంబర్ 13( ప్రజా జ్యోతి**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ మహాసభ కర్రెం రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో గాని రాష్ట్రం వ్యాప్తంగా యూనివర్సిటీ లో విద్యార్థి సంఘాల ఎలక్షన్స్ నిర్వహించాలి అన్నారు .అలాగే మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయంకి 1000 కోట్లు బడ్జెట్లో కేటాయించాలి అలాగే యూనివర్సిటీలో ఉన్న సెల్ ఫైనాన్స్ కోర్సులు రెగ్యులర్ చేయాలి విద్యార్థి సమస్యల గురించి ఇలా అనేక సమస్యలు హాస్టలు కాలేజీలు సమస్యల గురించి ఎస్ఎఫ్ఐ ముందుంటుందని మాట్లాడడం జరిగింది . ప్రభుత్వం చేతుల్లో ప్రవేటీకరణ ఉందా లేదా ప్రవేట్ కంపెనీలు చేతుల్లో ప్రభుత్వం ఉందా అనే అంశం గురించి చెప్పడం జరిగింది,యూనివర్సిటీలో బాగుపడాలంటే ఉస్మానియాకి వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు ఈ మహాత్మా గాంధీ కూడా 1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని విన్నవించారు. ఎస్ఎఫ్ఐ నాటి నుండి నేటి వరకు ఎలా ఉందో వివరించడం జరిగింది, విద్యార్థులు నైపుణ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి , ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ సమాజంలో పేద విద్యార్థుల కోసం న్యాయం కోసం ధర్మం కోసం పోరాడుతారు యూనివర్సిటీ సమస్యల, ఇలా అనేక విద్య సమస్యలు ఆ సమస్యలను ఎలా నెరవేర్చాలి అనే అంశంపై గురించి అని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ మెంబర్ నవదీప్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కమిటీ మెంబర్స్ అఖిల్, మధు , వినోద్, అశోక్, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# పెంట రమేష్ సిపిఐ పార్టీ లో చేరినందుకు స్వాగతిస్తున్నాం :లింగం

రాజాపేట, డిసెంబర్ 14(ప్రజా జ్యోతి ) భారత దేశం లో సిపిఐ పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా. రాజాపేట మండల కేంద్రానికి చెందిన పెంట రమేష్ పార్టీ లో చేరారని. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చిగుల్లా లింగం ఆధ్వర్యంలో చేరినదని తెలిపారు. ఈ సందర్భంగా పెంట రమేష్ మాట్లాడు తూ , భారత కమ్యూనిస్ట్ పార్టీ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, సామాజిక పురోగతి కోసం పోరాడుతున్న శ్రామిక ప్రజల కోసం పోరాడే పార్టీ అయినందుకు ఈ పార్టీ లో పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమం సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మూల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో జానిమియా తాత బాలగేయాల పుస్తక రచయిత ఎస్ కే జానీమియాకు ఘన సన్మానం

**భువనగిరి,డిసెంబర్ 13(ప్రజాజ్యోతి)**



మైనార్టీ జర్నలిస్టు ఫ్రంట్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ జిల్లా స్థాయి సమావేశం స్థానిక ఎస్ఆర్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులందరికీ ఐడీ కార్డు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ జిల్లా అధ్యక్షుడు ఎండి సుజావుద్దీన్ మాట్లాడుతూ మైనార్టీ జర్నలిస్టు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా లో గత ఐదు నెలల నుండి సామాజిక కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాటుపడు తుందని వారు అన్నారు. జిల్లాలో,ఎం జె ఎఫ్ సామాజిక దృక్పథంతో కులమతాలకు అతీతంగా సమాజ శ్రేయస్సు కోసం అనేక కార్యక్రమాల నిర్వహణ ద్వారా ఒక శక్తిగా ఏర్పడిందని వారన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాగే కార్యక్రమాలు నిర్వహిస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం మరియు సామాజిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరియు ప్రభుత్వానికి వారిదిగా ఉండాలని కమిటీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కూడా కృషి చేయాలని వారు సందర్భంగా అన్నారు. భవిష్యత్తులో కూడా ఎం జె ఎఫ్ జిల్లాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు కళాశాలలలో మత్తు పదార్థాల నివారణ,సిపిఆర్ అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులలో చైతన్యం తీసుకురావడానికి కమిటీ పని చేస్తుందని వారు ఇ సందర్భంగా అన్నారు. అనంతరం ఎం జె ఎఫ్ సభ్యుడైన షేక్ హనీఫ్ తండ్రి జానీ మియా తాత బాల గేయ పుస్తక రచయిత ఎస్కే జానీమియాని శాలువా మెమెంటో సత్కరించి వారు రచించిన బాల గేయాలు పిల్లలకు ఎంతో ఉపయోగ పడతాయి అని తెలియజేసి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ షేక్ హమీద్ పాషా,గౌరవ సలహాదారులు ఇబ్రహీం బియబాని, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ కోశాధికారి బైరపాక సీరిల్ కార్యదర్శులు కల్వి హుస్సేన్ షేక్ బుర్హాన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ రషీద్,సభ్యులు మొహమ్మద్ మిస్బహ, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అంటే మహిళలకు నమ్మకం

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**ఆలేరు డిసెంబర్ 13 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అంటేనే మహిళలకు నమ్మకం ఉందని అందుకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం తో మహిళల పట్ల ప్రభుత్వం నికి అభిమానం పెరిగిందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఆరెగూడెం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్పంచ్ల ఎన్నికల ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ గత ప్రభుత్వం 60 రూపాయల చీర





ఇచ్చి బతుకమ్మ చీర అన్నారు. ఆ చీరలు చిలకలల్లో చేన్లో పిట్టలు పోవడానికి కట్టారన్నారు. ఇప్పుడు ఇందిరమ్మ చీరలు ప్రతి ఒక్కరూ కడుతున్నారన్నారు. మహిళా సంఘంలో ఉన్న వారికే చీర కాకుండా ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరలు అందచేస్తామన్నారు. ఆరెగూడెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బెదరబోయిన దివ్య మకర జ్యోతి కార్తీక్ కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మడల అధ్యక్షుడు గంగాపురం మల్లేష్ , మాజీ మండల అధ్యక్షుడు ఎల్లంల సంజీవరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్, అరె గూడెం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పీక్క శ్రీనివాస్, సిపిఐ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆలేరు డిసెంబర్ 13 ప్రజా జ్యోతి గత పది సంవత్సరాలు అభివృద్ధి చేయలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓట్లు గ్రామాలలో అడగొద్దని కేవలం రెండు సంవత్సరాలు అధికారంలోకి వచ్చాక చాలా పనులు గ్రామంలో జరిగాయని ఇంకా అభివృద్ధి చేయాలంటే కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జన్నె సిద్ధులు ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధి ఇంకా జరుగుతుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గంగాపురం మల్లేష్, మాజీ



వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, అంబాల శ్రీనివాస్, నర్సింగ్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి భూమండ్ల జయమ్మ శ్రీనివాస్

ఆలేరు డిసెంబర్ 13 ప్రజా జ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి భూమండ జయమ్మ శ్రీనివాసు బ్యాటు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. శనివారం ఈ కార్యక్రమానికి ఎన్నికల ఇన్చార్జి ఆలేరు పట్టణానికి చెందిన శ్రీశైలం హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేమెంధర్, రాములు, ఎలేందర్ తదితరులు పాల్గొన్నారు




# కత్తెర గుర్తుకు ఓటేసి గెలిపించండి

## అల్లందేవి చెరువు గ్రామాన్ని అభివృద్ధి చేస్తాసుర్వి సౌజన్య రాజు గౌడ్ పిలుపు

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 13, (ప్రజాజ్యోతి) : కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే అల్లం దేవి చెరువు గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని సుర్వి సౌజన్య రాజు గౌడ్ ప్రజలను కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం అల్లం దేవి చెరువు గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి సుర్వి సౌజన్య రాజు గౌడ్ తన మద్దతు దారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనకు ఓట్లు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని వివరించారు. తనకు మద్దతుగా నిలవాలని గ్రామస్తులను కోరారు.



# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరికలు

**పాలకవీడు, డిశంబర్13(ప్రజా జ్యోతి):**

పాలకవీడు మండలనీ లోని రఘువపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చలకురి శ్రీను కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నచ్చక శనివారం రోజు బి ఆర్ యస్ పార్టీ హుజుర్నగర్ నియోజక వర్గ సమన్వయ కర్త ఒంటెద్దు నరసింహ రెడ్డి సమక్షం లో బి ఆర్ యస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు క్రిష్టిపాటీ అంజిరెడ్డి, సర్పంచ్ అభ్యర్థి మూడు శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు యడవల్లి బాబు, మాజీ ఎంపీటీసీ అమరారపు శ్రీను, మాజీ సర్పంచ్ చింత వెంకటమ్మ, మూడు గోపాల్, కొణతం లచ్చిరెడ్డి, శ్రీరాముల రామయ్య, అమరారపు సైదులు, చిట్యాల రాంరెడ్డి, చౌదరి నరేష్, పోరెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇక్కుర్తి ఎన్నికల ప్రచారంలో విప్ ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు డిసెంబర్ 13 ప్రజా జ్యోతి

రెండో విడత స్థానిక సర్పంచుల ఎన్నికలలో భాగంగా శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి ఓటు వెయ్యాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిరంజీవి ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్ ,మల్కయ్య, దడియ పరశురాములు, స్వప్న, శైలజ, నాగేషు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాట్ గుర్తుపై ఓటేసి మా ఆడబిడ్డను ఆశీర్వదించండి

## సర్వేల్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నలుపరాజు పద్మ స్వామి

సంస్థాన్ నారాయణపురం, డిసెంబర్ 13, (ప్రజాజ్యోతి) : బ్యాట్ గుర్తుపై ఓటు వేసి మా ఆడబిడ్డను గెలిపించాలని సర్వేలు గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నలుపరాజు పద్మ స్వామి కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల గ్రామంలో శనివారం నలుపరాజు పద్మ స్వామి బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. గ్రామంలో మరిన్ని సిసి రోడ్లు మురికి కాలువలు నిర్మిస్తామన్నారు. గ్రామ ప్రజలు ఒక తాటిపైకి వచ్చి బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని, గ్రామాభివృద్ధికి పాటుపడదామని



కోరారు. ప్రజలు ఒకసారి ఆలోచించి ఓటేయాలని నలుపరాజు పద్మ స్వామి పిలుపునిచ్చారు. ఆమెతోపాటు ప్రచారంలో బిఆర్ఎస్ నేతలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంజాయి అమ్ముతున్న యువకులు అరెస్ట్

## గంజాయి మరియు మత్తుపదార్థాలు అమ్మిన సేవించినకఠిన చర్యలు తప్పవు ఎక్సైజ్ సీఐ చంద్రారెడ్డి



భువనగిరి,రూరల్ డిసెంబర్ 13(ప్రజాజ్యోతి)

ఎస్ టి ఎఫ్ హైదరాబాద్ ఎక్సైజ్ టీం శుక్రవారం రోజున ముందస్తు సమాచారం మేరకు గూడూరు టోల్ ప్లాజా సమీపంలో లో సోదాలు నిర్వహిస్తుండగా,భువనగిరి మండలం అనంతారం గ్రామానికి,చెందిన పండుగ భాను చందర్, తా/నీ. వెంకయ్య గంజాయి విక్రయిస్తూ పట్టుబడ్డాడు మరియూ అదే గ్రామానికి చెందిన బొబ్బల నరేందర్ రెడ్డి, తా/నీ.కొండల్ రెడ్డి అక్కడ నుండి పారిపోయాడు. పండుగ,భాను చందర్ ను అదుపులోకి తీసుకుని అతని నుండి సుమారుగా (1.120) కేజీల గంజాయిని మరియూ ఒక ద్విచక్ర వాహనాన్ని (ంఖ 24 ంం 5172 ) స్వాధీనం చేసుకుని,తదుపరి చర్యల నిమిత్తం అతన్ని భువనగిరి స్టేషన్ లో ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించగా పండుగ భాను చందర్ ను ం1గా మరియూ బొబ్బల నరేందర్ రెడ్డి పై ం2 గా కేసు నమోదు చేసి ం1 పండుగ భాను చందర్ ను కోర్టులో,హాజరుపరిచి రిమాండు కి పంపించడం జరిగింది మరియూ అలాగే ం2 గా కేసు నమోదు చేసిన బొబ్బల నరేందర్ రెడ్డి ని త్వరలోనే అదుపులోకి తీసుకుని కోర్టు ముందు ప్రవేశ పెడతామని,భువనగిరి ప్రోహిబిషన్ ఢ ఎక్సైజ్ సిఐ కె,రవి చంద్రా రెడ్డి తెలిపారు.భువనగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గంజాయిని,డ్రగ్స్ ని విక్రయించిన,నిల్వ వుంచిన మాదకద్రవ్యాలను, మత్తు పదార్థాలను,సేవించిన నేరం కాబట్టి అలాంటి వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీస్కుకోవడం జరుగుతుంది అని జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ కె,రవి చంద్రా రెడ్డి తెలిపారు..

# రైతు నుండి సర్పంచ్ బరిలోకి

## రైతుని, రైతు కష్టాలు తెలుసు నా మంచితనమే నన్ను గెలిపిస్తుంది అభివృద్ధి నా అజెండా - కందుల రామకోటి రెడ్డి



చింతలపాలెం డిసెంబర్ 13 (ప్రజాజ్యోతి)

: చింతలపాలెం మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. మండల కేంద్రం కావడంతో పాటు ఈ సారి సర్పంచ్ సీట్ జనరల్ కావడంతో హోరాహోరీ పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్, సిపిఎం పార్టీలు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కందుల రామకోటి రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని మరింత ఉద్ధృతం చేశారు. ఈ క్రమంలో ఆయనను ప్రజా జ్యోతి పలకరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. తాను రైతునని, రైతుల కష్టాలు, సాగునీటి సమస్యలు తనకు అనుభవంతో తెలుసునని పేర్కొన్నారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే అంతర్గత రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని, వాటిని దశలవారీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అలాగే లిఫ్ట్‌ల ద్వారా సాగునీటి సౌకర్యం కల్పించి రైతులకు భరోసా ఇవ్వడమే తన మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల లోపం ఉందని పేర్కొన్న ఆయన, ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రాథమిక వైద్యశాల ఏర్పాటు చేయడంతో పాటు పశు పోషణపై ఆధారపడే రైతుల అవసరాల కోసం పశు వైద్యశాలను కూడా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. దీంతో పాటు తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. వ్యక్తిగతంగా అనేక మంది పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన అనుభవం తనకుందని, ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ అండగా నిలిచానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా పనిచేస్తూ అనేక మంది నిరుపేదలకు వివిధ ప్రభుత్వ పథకాలు మంజూరు అయ్యేలా కృషి చేశానని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా పనిచేయడమే తన విధానమని చెప్పారు. గ్రామ యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుని కృషి చేస్తానన్నారు. కేవలం హామీలకే పరిమితం కాకుండా, కార్యాచరణతో అభివృద్ధి సాధిస్తానని భరోసా ఇచ్చారు. సొంతంగా కష్టపడి ఎదిగిన వ్యక్తినని, ప్రజల మధ్య నుంచే వచ్చినవాడినని చెప్పారు. 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో తనపై ఒక చిన్న మచ్చ కూడా లేదని అన్నారు. తన నిజాయితీ, మంచితనమే తన బలమని, అదే ప్రజల ఆశీర్వాదంగా మారి తనను గెలిపిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.



# మల్లాపురం సర్పంచ్ సత్యనారాయణ సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**యాదగిరిగుట్ట డిసెంబర్ 13(ప్రజా జ్యోతి):**



యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లాపురం సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా మంగ సత్యనారాయణ ను సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న యాదగిరిగుట్ట దేవస్థానం ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్ యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్ లప్ప నాయక్ తండ గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్ నాయక్ షేక్ హుస్సేన్ భాస్కర్ నాయక్ నరహరి చారి భరత్ నాయక్ శ్రీధర్ నాయక్ నవీన్ నాయక్ ప్రవీణ్ నాయక్ మహేష్ నాయక్ శంకర్ మోహన్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించండి కుండలు చేస్తూ ప్రచారం చేసిన బిఆర్ఎస్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 13, (ప్రజాజ్యోతి)**

: కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి అంతటి భాగ్యలక్ష్మి ప్రజలను కోరారు. శనివారం ఆమె గ్రామంలోని పలు కాలనీలలో విస్తృత ఎన్నికల ప్రచారం ఇంటింటికి నిర్వహించారు. కుమ్మరి వీధిలో కుండలు తయారు చేస్తూ ప్రచారం చేశారు. పలు చేతివృత్తుల పనులు చేసే వారి వద్దకు వెళ్లి వారి పనులను చేస్తూ ఓట్లను అభ్యర్థించారు. గ్రామాభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. తనకు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఆమె వెంట బిఆర్ఎస్, బిజెపి నేతలు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# రెండో విడత పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు.



రామన్నపేట డిసెంబర్ 13 ప్రజా జ్యోతి నేడు జరగనున్న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నేపథ్యంలో అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలో ఉన్న 8 రూట్ల పరిధిలోని 23 గ్రామ పంచాయతీలలో మొత్తం 203 పోలింగ్ స్టేషన్లకు కట్టుదిట్టమైన బందోబస్త్ మధ్య ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు 200 మంది సివిల్ పోలీసులు, 100 మంది ఆర్మ్ పోలీసు సిబ్బందిని నియమించారు. ఎన్నికల నియమ నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ శాంతియుతంగా పోలింగ్ జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ డీసీపీ సీహెచ్ లక్ష్మీనారాయణ, చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, రామన్నపేట సీఐ వెంకటేశ్వర్లు, రామన్నపేట ఎస్సై డి. నాగరాజు పాల్గొని భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు.

# దేవాలయ అభివృద్ధి పేరుతో సర్పంచ్, ఉప సర్పంచ్ గెలుపు



నాంపల్లి,డిసెంబర్,13(ప్రజా జ్యోతి):మండలంలోని తుమ్మలపల్లి లో ఇటీవలే జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో దేవాలయ అభివృద్ధి పేరుతో సర్పంచి, ఉప సర్పంచ్ ఘన విజయం సాధించారు. ఎన్నో ఏళ్లుగా దేవాలయ ధ్వజస్తంభం, బొడ్రాయి, పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసి గ్రామ అభివృద్ధి కొరకు పాటు పడతామని ఎన్నికల్లో ప్రచారం చేసి ఆకిటి ప్రమీల సర్పంచిగా ఘన విజయం సాధించారు. అనంతరము వెలగపూడి సుభద్రను ఉపసర్పంచిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురుని గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించారు.

# ఆలయంపై డ్రోన్ ఎగరవేసిన వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు

యాదగిరిగుట్ట డిసెంబర్ 13(ప్రజా జ్యోతి):యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం కొండపైన ఒక డ్రోన్ ఎగురుతున్నట్లు గుర్తించబడి వెంటనే ఆ డ్రోన్‌ను పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ విషయమై కేసు నమోదు చేయుటకు అవసరమైన చర్యలు చేపట్టబడ్డాయి.ఈ విషయంలో తెలియజేయునది, దేవస్థానం కొండపై ప్రాంతం నో ఫ్లయింగ్ జోన్ గా పరిగణించబడుతుంది. ఆలయ కొండపై మరియు పరిసర ప్రాంతాలలో డ్రోన్‌లను ఎగరవేయడం మరియు డ్రోన్‌ల ద్వారా షూటింగ్ చేయడం కఠినంగా నిషేధించబడింది. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.దేవస్థానం భద్రత, శాంతి భద్రతలు మరియు ఆలయ పవిత్రతను దృష్టిలో ఉంచుకొని, అందరూ ఈ విషయమును తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు.



# లక్ష్మాపురంలో తల్లీకొడుకు అరుదైన విజయం.

**నాగారం డిసెంబర్ 13 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలో ఇటీవల జరిగిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అరుదైన రాజకీయ ఘట్టం చోటుచేసుకుంది. ఒకే ఇంటి నుంచి తల్లీ?కొడుకు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగి, ఇద్దరూ వార్డు సభ్యులుగా విజయం సాధించడం గ్రామవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.సుంకరి భద్రమ్మ కాంగ్రెస్ పార్టీ మద్దతు పొందిన అభ్యర్థిపై 44 ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, ఆమె కుమారుడు సుంకరి లింగయ్య 31 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తల్లీ?కొడుకులు ఇద్దరూ ఒకేసారి ఎన్నికల్లో గెలవడం లక్ష్మాపురం గ్రామ చరిత్రలోనే అరుదైన సంఘటనగా గ్రామస్తులు పేర్కొంటున్నారు.వారి విజయం గ్రామంలో హాట్‌టాపిక్‌గా మారగా,ప్రజల విశ్వాసమే తమ గెలుపుకు కారణమని భద్రమ్మ, లింగయ్యలు తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారమే లక్ష్యంగా కలిసి పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ విజయంపై గ్రామస్తులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.





# నూతనంగా నాగారం మండలం లో ఎన్నికైన సర్పంచ్ లను సన్మానించినమాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్

నాగారం డిసెంబర్ 13 ప్రజా జ్యోతి.మొదటివిడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరుపున గెలుపొందిన నాగారం మండల కేంద్రం లో శ్రీ గుంటకండ్ల రామచంద్రారెడ్డి సర్పంచ్ నాగారం మండలం నరసింహులగూడెం గ్రామంలో నూతన సర్పంచ్ తరాల కవిత ఆంజనేయులు లను, వర్ధమానుకోట వార్డు సభ్యులను



అభినందించి, శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ పుష్పగుచ్చు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నాగారం మండలం పార్టీ అధ్యక్షుడు కల్లెట్లపెల్లి ఉప్పలయ్య, రాంరెడ్డి, బిఆర్ఎస్ నాగారం మండల యూత్ అధ్యక్షుడు ఈదుల కిరణ్ కుమార్, తరాల ఆంజనేయులు , చేన్నబోయిన సైదులు, మాజీ ఎంపీటీసీ వడ్డే పరశురాం, చిత్తలూరి యాదగిరి,రాజు, సోమనీ, లింగమల్లు,ఈరేటి స్వామి ,ఎల్లయ్య, శ్రీశైలం, వినయ్ ,ఐక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ లిఫ్ట్ తో గంగిరీజు కుంటకు నీళ్లు మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు

**పాలకవీడు, డిశంబర్13(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్ పహాడ్, కొత్త తండా లో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా కొత్తతండా గిరిజన రైతుల కోరిక మేరకు కృష్ణా నది లిఫ్ట్ నీళ్లతో గంగిరీజు కుంట నింపుటకు మంత్రి .ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తో తగు ఉత్తర్వు ఇప్పిచే బాధ్యత తీసుకుంటాం అని మండల పార్టీ అధ్యక్షులు ఎన్ వి.సుబ్బారావు హామీ ఇచ్చారు. ఇప్పటికే కొత్త తండాకి 35 ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయడం జరిగిందని. డిసెంబర్ 17న



జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కెలావత్ కవిత కిరణ్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా వారు ప్రజలను కోరారు.

# అల్లాపురం అభివృద్ధికి ప్రజలే బలం : కొలను శిల్ప శ్రీనివాస్ రెడ్డి-

## మౌలిక వసతులు, సంక్షేమమే ప్రథమ లక్ష్యం- ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వమే మా ధ్యేయం

చౌటుప్పల్ డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి ) : గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు తాను సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగినట్లు అల్లాపురం స్వతంత్ర అభ్యర్థి కొలను శిల్ప శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం అల్లాపురం గ్రామంలో స్థానిక ప్రజలతో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉంగరం గుర్తుపై ఓటు



వేసి గెలిపించాలని ఓటర్లను ఆమె కోరారు. ఈ సందర్భంగా కొలను శిల్ప మాట్లాడుతూ, అల్లాపురం గ్రామాన్ని అభివృద్ధి దిశలో నడిపించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. తన భర్త, మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీటి సమస్యల పరిష్కారం, పేదల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ అంకితభావంతో పనిచేస్తానని ఆమె తెలిపారు.- ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులే కావాలి : కొలను శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయ నాయకులు ప్రజలతో




మమేకమై పనిచేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకులను పక్కన పెట్టి, ప్రజలు సరిగా గుర్తించలేని వ్యక్తులకు అవకాశాలు కల్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసమే నిజమైన ప్రజా నాయకత్వాన్ని విస్మరిస్తున్నారని విమర్శించారు.ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపే నాయకత్వమే గ్రామాలకు అవసరమని ఆయన పేర్కొన్నారు. అలంపురం గ్రామ ప్రజలు తాను గతంలో చేసిన సేవలను గుర్తించి మరోసారి సర్పంచ్ అభ్యర్థిగా నిలబడాలని కోరడంతో, వారి ఆకాంక్ష మేరకు తన భార్య కొలను శిల్పను సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దింపినట్లు తెలిపారు.ఉంగరం గుర్తుపై ఓటు వేసి కొలను శిల్పను భారీ మెజారిటీతో గెలిపిస్తే, ప్రభుత్వ సహకారంతో అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి చేరవేసే బాధ్యత తీసుకుంటామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

# ఆస్తులు పెరిగితే గ్రామానికే..!-

## బాండ్ పై సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక విజయ్ కుమార్ సంచలన హామీ

**చౌటుప్పల్, డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి )**

స్థానిక సంస్థల ఎన్నికల వేళ గ్రామీణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. సర్పంచ్ పదవిని దక్కించుకునేందుకు అభ్యర్థులు ప్రజలను ఆకట్టుకునే వినూత్న హామీలతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ నేపథ్యంలో దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి కొండ హారిక చేసిన ప్రకటన గ్రామంలోనే కాదు, పరిసర ప్రాంతాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.ప్రజల విశ్వాసాన్ని పొందడమే లక్ష్యంగా భానుప్రసాద్ బాండ్ పేపర్పై రాతపూర్వక హామీ ఇచ్చిన కొండ హారిక, సర్పంచ్ ఎన్నికల అనంతరం తన వద్ద ప్రస్తుతం ఉన్న ఆస్తులు పెరిగితే, ఆ పెరిగిన ఆస్తులన్నింటినీ గ్రామ ప్రజల పేరున రాసిస్తానని స్పష్టం చేశారు. ఈ హామీని గ్రామస్థుల సమక్షంలో బాండ్ పేపర్పై రాసి ఇవ్వడం రాజకీయంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ ఘటన గ్రామంలో రాజకీయ ఉత్కంఠను పెంచింది. కొందరు ఈ హామీని ధైర్యమైన నిర్ణయంగా ప్రశంసిస్తుండగా, మరికొందరు ఎన్నికల సమయంలో ఇలాంటి హామీలు ఎంతవరకు అమలవుతాయనే అంశంపై చర్చిస్తున్నారు. అయినప్పటికీ, కొండ హారిక చేసిన ఈ సంచలన బాండ్ హామీ స్థానిక ఎన్నికల ప్రచారానికి కొత్త మలుపు తిప్పిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది .గ్రామాభివృద్ధి, పారదర్శక పాలనకే ప్రాధాన్యం ఇస్తానని అభ్యర్థి చెబుతున్నారు. ప్రజల నమ్మకాన్ని




నిలబెట్టుకోవడమే తన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.



# చివరి ప్రయాణం వరకు పార్టీ నీడలోనే

**మహిళల హక్కుల సాధన కోసం పోరాడిన వీరమహిచివరి మజిలీ వరకు నమ్మిన సిద్ధాంతం కోసమఆనారోగ్యంలో తుది శ్వాస విడిచిన కామ్రేడ్ తొట్ల మల్లమ్మనివాళులర్పించిన పార్టీ కార్యకర్గం**

**నూతనకల్.. 14 డిసెంబర్, ప్రజాజ్యోతి:**

–తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, స్వతంత్ర సమరయోధులు తొట్ల మల్సూర్ సతీమణి తొట్ల మల్లమ్మ కన్నుమూశారు.. కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మల్లమ్మ తమ స్వగ్రామంలో తుది శ్వాస విడిచారు.. తెలంగాణ సాయుధ పోరాటంలో తన భర్తతో పాటు ఉద్యమంలో నడిచిన యోధురాలు.. ఈ సందర్భంగా ఆమె





భౌతికకాయానికి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.. ఈ కార్యక్రమంలో సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామ్రేడ్ మల్లమ్మ మృతి గ్రామంలో సీపీ(ఐ)ఎం పార్టీకి తీరని లోటు అని అన్నారు.. నాటి నిజాం సర్కారుకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యంలకు అనుచరులుగా పని చేస్తున్న సందర్భంలో తన భర్త మల్సూర్ కు తోడుగా అనేక పోరాటాలలో భరోసా భరోసా కల్పించిందని కొనియాడారు.. తన భర్త తొట్ల మల్సూర్ ఉద్యమ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తం తిరుగుతున్న సమయంలో వ్యవసాయ కూలిగా పని చేస్తూ తన కుటుంబ సభ్యులను, ఇద్దరు కుమారులను పోషించుకున్నారని గుర్తు చేశారు.. భర్త అడుగుజాడల్లో నడుస్తూ కూలిరెట్ల పెంపు కోసం కోలాటం, ఉయ్యాల పాటలు పాడుకుంటూ మహిళలను చైతన్యవంతం చేసేదని గుర్తు చేశారు. ఆమె నాటి మహిళా సంఘం నాయకురాలు అయిన కామ్రేడ్ మల్లు స్వరాజ్యం సూర్యావతి మోటూరు ఉదయంలకు సహచరులుగా పనిచేస్తూ అనేక పోరాటాలతో పాల్గొన్నారని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సారా వ్యతిరేక ఉద్యమంలోను, మహిళల హక్కుల సాధన కోసం అనేక పోరాటాలలో ముందుండేదని వివరించారు.. ఎర్ర పహాడ్ దేశ్ ముఖ్ జన్నారెడ్డి ప్రతాపరెడ్డి దొరలకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటంలో కూడా గ్రామంలో ప్రజలకు అండగా అంటూ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. గ్రామంలో పార్టీ బలోపేతం కోసం అనునిత్యం కృషి చేస్తూ నాటి నుండి నేటి వరకు జరిగిన ప్రతి ఎన్నికలలో కూడా గెలుపు కోసం తన బాధ్యతగా ఎన్నికల ప్రచారం చేసేదన్నారు.. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా తమ ఓటు హక్కును వినియోగించుకుందని, ఆ ఎన్నికలలో కూడా సీపీ(ఐ)ఎం బలపరిచిన అభ్యర్థి గెలవడం అభినందనీయమని తెలిపారు.. సంతాపం తెలిపిన వారిలో సీపీ(ఐ)ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొరిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, బూర శ్రీనివాస్, మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ అంజపెల్లి నర్సమ్మ లక్ష్మయ్య, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, అబ్బగాని బిక్షం, బత్తుల జనార్ధన్ గౌడ్, తొట్ల లింగయ్య, యల్లావుల నరేష్, బొజ్జ శ్రీను, బాణాల విజయ్ కృష్ణా రెడ్డి, బాణాల శివారెడ్డి, సీపీ(ఐ)ఎం మండల కమిటీ, గ్రామశాఖల కార్యదర్శిలు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు..

# చామలపల్లి గ్రామ నూతన సర్పంచ్ ను సన్మానించిన - మాదగోని స్వామి గౌడ్

**చండూరు డిసెంబర్ 13 (ప్రజా జ్యోతి**

)నల్లగొండ జిల్లా చండూరు మండలం చామలపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ముదిగొండ రామాంజనేయులు అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా శనివారం రోజు బి.జే.వై.ఎం అసెంబ్లీ కో కన్వీనర్ మాదగోని స్వామి గౌడ్ స్థానిక భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు అన్నెపర్తి యాదగిరి, చండూరు బి.జె.పి ప్రధాన కార్యదర్శి సోమ శంకర్ , స్థానిక నాయకులు మన్యం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



# పాత సూర్యాపేట గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):పాత సూర్యాపేట గ్రామ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఆ గ్రామ సర్పంచ్ పాటి కరుణాకర్ రెడ్డి అన్నారు.గురువారం జరిగిన గ్రామపంచాయతీ మొదటి విడత




ఎన్నికల్లో ఆయన గెలుపొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా గెలుపొందడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.గ్రామంలో కోతుల బెడద నివారణకు,లింక్ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణాలు,మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.గ్రామంలో మినీ గ్రంథాలయం ఏర్పాటుతోపాటు దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.గ్రామ ప్రజల సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేలా పని చేస్తానని తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో బిఎన్ సీడ్స్ యజమాని బొమ్మిడి నర్సిరెడ్డి మృతి,

## కుటుంబంలో విషాదం

చౌటుప్పల్, డిసెంబర్ 13 ( ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్ద జాతీయ రహదారిపై శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానిక బిఎన్ సీడ్స్ యజమాని, పీపల్ పాడ్ గ్రామానికి చెందిన బొమ్మిడి నర్సిరెడ్డి (72) తీవ్రంగా గాయపడి అక్కడికి అక్కడే మరణించాడు. నర్సిరెడ్డి స్కూటీ పై మండల తహసిల్దార్ కార్యాలయం వైపు నుండి పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్ ముందుకు వచ్చాక బస్ స్టేషన్ లోకి వెళ్లేందుకు రోడ్డు క్రాస్ చేస్తుండగా వెనకనుండి వేగంగా వచ్చిన కంటైనర్ లారీ ఢీ కొట్టి స్కూటీ పైకి లారీ టైర్ ఎక్కడంతో కాళ్లు విరిగి బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మరణించాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అతని కుమారుడు రామ్మోహన్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై యాదగిరి తెలిపారు.



# కృష్ణమ్మ ఒడిలో పర్యాటకులకు ప్రత్యేక అనుభూతి

## నాగార్జునసాగర్ టు శ్రీశైలం లాంచీ యాత్ర

## మూడోసారి పర్యాటకులతో బయలుదేరిన లాంచీ

## పకృతికి ప్రేమికులకు కనువిందు దృశ్యాలు






నాగార్జునసాగర్ డిసెంబర్ 13 ప్రజా జ్యోతిప్రకృతి ప్రేమికులు ఎంతగానో ఎదురుచూస్తున్న నాగార్జునసాగర్ నుంచి శ్రీశైలం లాంచీ ప్రయాణం శనివారం మూడోసారి లాంచీ శ్రీశైలానికి బయలుదేరింది,లాంచీ యూనిట్ మేనేజర్ తెలిపిన వివరాల



ప్రకారం నాగార్జునసాగర్ నుంచి పర్యాటకులతో శ్రీశైలానికి మూడవసారి లాంచి యాత్ర కృష్ణా నదిపై అద్భుత అందాల ఎత్తయిన కొండల మధ్యలో నుంచి ఈ ప్రయాణం కొనసాగిందని అన్నారు,ఈ ఏడాదిలో ఈ లాంచి మూడవసారి ప్రయాణం కొనసాగిందని అన్నారు,ప్రయాణికులకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. లాహిరి లాహిరి తరహాలో కృష్ణా నదిలో లాంచీ ప్రయాణంకృష్ణానది పరవళ్లు,చుట్టూ ఎత్తైన కొండలు, పచ్చని నల్లమల అటవీ అందాల నడుమ సాగే ఈ ప్రయాణం పర్యాటకులకు సరికొత్త అనుభూతిని ఇస్తోంది.సాగర్ జలాశయం నుండి శ్రీశైలం వరకు దాదాపు 5-6 గంటల పాటు సాగే ఈ జల విహారంలో ప్రయాణికులు ప్రకృతి ఒడిలో సేదతీరుతున్నారు.రోడ్డు మార్గం కంటే చల్లని గాలిని ఆస్వాదిస్తూ,నీటి అలలపై ప్రయాణిస్తూ మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు వెళ్తుండటంతో భక్తులు, పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం రెండవ విడతగా లాంచీ బయలుదేరడం పర్యాటక శాఖకు ఉన్న డిమాండ్ ను తెలియజేస్తోంది.అధికారులు పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా లైఫ్ జాకెట్లు,ఇతర భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేస్తున్నారు.ప్రయాణ మధ్యలో కనిపించే ప్రకృతి రమణీయ దృశ్యాలు,నీటిపై విహరిస్తూ ఫోటోలు దిగడానికి పర్యాటకులు ఆసక్తి చూపారు.ఈ సీజన్ లో లాంచీ ప్రయాణానికి మంచి ఆదరణ లభిస్తోంది.

# ఇయ్యాల్నే రెండో విడత పంచాయతీ

నిడమనూరు మండలంలోని 29 గ్రామాపంచాయితీల్లో 83 మందికి ఎన్నికలు నేడు-సమస్యాత్మక ప్రాంతాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి-29గ్రామాల్లో 256వార్డులకు ఇప్పటికే 37వార్డులు ఏకగ్రీవం217 వార్డు సభ్యులు పోటీ-500 లోపు ఓట్లున్న గ్రామాల్లో మధ్యాహ్నానికే ఫలితాలు-పలు గ్రామాల్లో ఉప సర్పంచ్ ఎన్నిక జాప్యమయ్యే అవకాశాలు-ఎన్నికల ర్యాలీలపై నిషేధం

**నిడమానూరు, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):**

గ్రామ పంచాయతీ రెండో దశ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది.రెండో విడతలో భాగంగా నిడమానూరు మండలంలోని 29గ్రామపంచాయతీలకు83మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.29గ్రామాల్లో అధికారులు పోలింగ్ వారీగా అధికారులు ఏర్పాట్లు సిద్దం చేశారు. 29గ్రామపంచాయతీలకు83మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు.అదేవిధంగా మండలంలోని 256 వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా.. 37 వార్డులు ఇప్పటికే ఏకగ్రీవమయ్యాయి.మరో రెండు గ్రామాల్లోని వార్డు లు రిజర్వేషన్ సంబంధించిన అభ్యర్థిలు లేకపోవడంతో నామినేషన్లు దాఖలు కాలేదు.మిగిలిన 217వార్డులకు యధావిధిగా ఎన్నికలు జరగనున్నాయి.రెండో దశ ఎన్నికల్లో భాగంగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికల కోసం పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. శనివారం జిల్లా మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ సిబ్బంది.ఈ కేంద్రాలను శనివారంజిల్లా జాయింట్ కలెక్టర్ డి.శ్రీనివాస్ స్వయంగా సందర్శించారు. పోలింగ్ బూత్ కు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడుతు ఎన్నికల నియమావళి ప్రకారం నడుచుకోవాలని సూచించారు. ఎన్నికల సామగ్రి, చెక్ లిస్ట్ ను తనిఖీ చేసుకోవాలని, ఇబ్బందులుంటే రూట్ ఆఫీసర్ ను సంప్రదించాలని ఆదేశించారు.పోలింగ్ సామగ్రితో మధ్యాహ్నమే బయల్దేరిన ఎన్నికలు జరగనున్న గ్రామాలను చేరుకున్నారు. మండలంలో29 గ్రామాలల్లో 500 లోపు ఓట్లున్నాయి. తక్కువ ఓటర్ల కారణంగా వీటి ఫలితాలు మధ్యాహ్నానికి వెలువడే అవకాశాలున్నాయి.మండలంలో రెండో విడత ఎన్నికల సంభందించిన ఎన్నికల సిబ్బంది, పోలీసులు పివో లు 256,ఓపివో280, జోనల్ ఆఫీసర్ లు07లు నియమించినట్లు తహశీల్దార్ జంగాల కృష్ణయ్య తెలిపారు.-విజయోత్సవ ర్యాలీలు నిషేధం: నిడమానూరు ఎస్ ఐ సురేష్ రెండో విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 170 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నారు. ఇందులో సిఐ-3, ఎస్సైలు 10, ఏఎస్ఐ 10,హెడ్ కానిస్టేబుళ్లు 20, స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసు లు



హోంగార్డులు 127. ప్రతీ పోలింగ్ స్టేషన్లో స్టాటిక్ పోలీసు పార్టీ, ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపాం దించారు. ఎన్నికల అనంతరం అదేరోజు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు మారిగా సహవారి ఆధీనంలో స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ ను కేటాయించారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 163 కింద నిషేధా స్త్రీలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుమిగూడడం పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్లో మొబైల్ ఫోన్లు, ప్రచార సామగ్రి అనుమతించదు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణీ, ఎంపిడిఓ హిమబిందు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎపికి పెట్టుబడులపై వైసిపి ఫేక్ ప్రచారం

**విశాఖపట్నం,**

ఏపీకి వచ్చే పెట్టుబడులపై వైసీపీ నాయకులు ఫేక్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో ప్రో యాక్టివ్‌గా ఉందని వ్యాఖ్యానించారు. ఏపీ స్వర్ణాంధ్ర వైపు పయనిస్తోందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు పల్లా శ్రీనివాసరావు. ఎకనామిక్ రీజన్ డెవలప్‌మెంట్ సమావేశంలో 2032 టార్గెటెను పెట్టుకున్నామని వివరించారు. 38 వేల స్క్వేర్ కిలోమీటర్లు అభివృద్ధి చేయాలని తాము అనుకుంటున్నామని తెలిపారు. కేంద్ర సహకారంతో తాము ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు పల్లా శ్రీనివాసరావు. స్టీల్ ప్లాంట్‌పై పల్లా శ్రీనివాసరావు కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ ప్లాంట్‌లో జరుగుతున్న ఘటనలపై విచారణ జరుగుతోందని తెలిపారు. కొంతమంది వారి మనుగడ కోసం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారేమోనని అనుమానంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ ఘటనలపై విచారణ చేయాలని కూడా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంబంధిత అధికారులను కోరారని అన్నారు. కార్మికుల పక్షానా యాజమాన్యం బాధ్యతగా ఉండి స్టీల్ ప్లాంట్‌ని ముందుకు తీసుకువెళ్లాలని పల్లా శ్రీనివాసరావు కోరారు.

# చంద్రబాబు తదితరుకు భారీ ఊరట

## ఫైబర్ నెట్ కేసు కొట్టివేసిన ఎసిబి కోర్టు

**అమరావతి,**

వైసీపీ అధికారంలో ఉండగా ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో అవినీతి జరిగిందంటూ అప్పటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడుపై నమోదు చేసిన సీఐడీ కేసును విజయవాడ ఏసీబీ కోర్టు కొట్టివేసింది. ఈ కేసులో ఆయనతోపాటు మిగిలిన వారందరికి క్లీన్‌చిట్ ఇచ్చింది. 2014-19 నడుమ ఫైబర్‌నెట్ కార్పొరేషన్‌లో నిబంధనలను ఉల్లంఘించి వివిధ సాఫ్ట్‌వేర్ కంపెనీలకు టెండర్లను కట్టబెట్టారని, దానివల్ల కార్పొరేషన్‌కు రూ.114 కోట్ల వరకు ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని అప్పటి ఎండీ మధుసూదన్‌రెడ్డి ఫిర్యాదుతో సీఐడీ కేసు నమోదు చేసింది. నాటి ఫైబనెట్ కార్పొరేషన్ చైర్మన్ వేమూరి హరికృష్ణ, ఎండీ కె.సాంబశివరావు, టెర్రాసాఫ్ట్ డైరెక్టర్ తుమ్మల గోపాలకృష్ణ, చంద్రబాబు (ఏ-25), ముంబై, ఢిల్లీకి చెందిన సాఫ్ట్‌వేర్ కంపెనీలు, వాటి ఉన్నతాధికారులను నిందితుల జాబితాలో చేర్చారు.

# నోటుకు.. రాలవు ఓట్లు..

## !'రెండో'పాఠం గుణపాఠమయ్యేనా!

**గ్రామాల్లో జోరుగా ప్రలోభాలు**

**కొన్నిపల్లెల్లో పోటాపోటీగా పంపకాలు-రెండో విడత ఫలితాల్లో కనిపించని మనీ ప్రభావం**

నిడమానూరు, డిసెంబర్ 13(ప్రజాజ్యోతి): 'అరె ఏమన్నా ఇది.. వసూళ్లె మరీ ఘోరంగా ఉన్నారు. ఓటుకు ఇంతని ఇచ్చినా కూడా ముఖం చూడలేదు. ఒక్కో ఇంటికి పెద్దమొత్తమే ఇచ్చినమే. అయినా ఆ గల్లీకెళ్లే నాలుగు ఓట్లు కూడా పడలేదు. పైసలిస్తే.. గెలుస్తామన్నా ఆశతోని పంచినా.. లాభం లేకుండా పోయిందే. ఇటు గెలువకపోతిమి, అటు పైసలూ లాస్ అయితిమి పో..' తొలివిడతలో ఓడిన ఓ అభ్యర్థి ఆవేదన ఇది. రూ.లక్షలు ఖర్చుచేసినా ఓటమి తప్పకపోవడంతో ఇప్పటికే తొలివిడత గ్రామాల్లోని పరాజితులు లెక్కలేసుకుంటున్నారు. -ఎన్నిచ్చినా..చాలాగ్రామాల్లో వార్డు సభ్యులుగా గెలవడానికి కూడా పలువురు అభ్యర్థులు తాయిలాలు ఇవ్వడం శోచనీయం. లక్ష్మణచాంద మండలంలోని ఓ గ్రా మంలో సర్పంచ్ అభ్యర్థులు ఓటుకు రూ.2 వేలపైనే ఇచ్చినట్లు ప్రచారమైంది. ఒకరిని మించి ఒకరు డబ్బులు పంచినట్లు చెబుతున్నారు. నిడమానూరు మండలంలోనూ ఓ గ్రామంలో ఇదే తరహాలో పంపకాలు సాగాయి. ఇక డబ్బులతోపాటు చికెన్, కూల్ డ్రింక్లూ పంచారు. ఇంతచేసినా.. ఓటర్లు ఎటువే యాలో అటే వేశారు. -గుణపాఠమయ్యేనా..!తొలివిడత ఎన్నికల్లో ఓటర్లు నేర్పిన పాఠం మిగితా రెండు విడతల అభ్యర్థులకు గుణపాఠం అవుతుం దా..! అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకునోటు అనే విధానాన్ని వీడాలని చాలామం ది సోషల్మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నా.. గ్రామాల్లో మాత్రం



పంపకాల ప్రక్రియ ఆగడం లేదు. రెండోవిడతకు సంబంధించిన పంచాయ తీల్లోనూ ప్రలోభాల పర్వం జోరుగానే సాగుతోంది. చాలామంది ఓటర్లూ.. ఓటుకు నోటును ఆశిస్తుండ టమూ కనిపిస్తోంది. 'ఓట్లు వేస్తారా.. లేదా.. తెలియదు కానీ.. పైసలైతే పంచాల్సిందేనే..' అని అభ్యర్థులే చెబుతుండటం గమనార్హం.



# పల్లెలను శాసిస్తున్న "పంచభూతాలు"

**పంచాయతీ ఎన్నికలను ఆవహించిన ప్రలోభాలు-గెలుపే లక్ష్యంగా ఎత్తులు.. పైఎత్తులు-సొంత ఎజెండా.. అభివృద్ధికి హామీ లు బాండ్ పేపర్లు -గ్రామాల్లో పట్టు నేతల ప్రయత్నాలు**

**నిడమనూరు,డిసెంబర్ 13(ప్రజాజ్యోతి):**

గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. పార్టీలతో, పార్టీ గుర్తులతో, బీ-ఫామ్లతో సంబంధంలేని పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు సత్తా చాటుకోవాలని చూస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా పంచాయతీ ఎన్నికలను సవాల్ గా తీసుకున్నాయి. పార్టీల రంగులు, జెండాలు పల్లె పొలిమెరల్లోనే రెపరెపలాడుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండో దశ పంచాయతీ ఎన్నికల ప్రచారం శుక్రవారం ముగిసింది. ఎన్నికల నిర్వహణలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. పల్లెలను 'పంచభూతాలు' ఆవహించాయి. ఎన్నికలను అవి శాసిస్తున్నాయి. ఓటర్లను ప్రభావితం చేసే శక్తిని ప్రదర్శిస్తున్నాయి. హామీలను ఎరగా వేసి ఓట్లను బుట్టలో వేసుకునేందుకు అభ్య ర్థులు ఆఖరు ప్రయత్నాలు



ప్రారంభించారు.-ఊరంతా మద్యం మత్తుపంచాయతీ ఎన్నికల్లో మద్యం ప్రధాన ఇంధనంగా మారింది. ఇంటింటి ప్రచారంతో అలసి, సొలసిన మద్దతుదారులకు, పార్టీ కార్యకర్తలకు మందుతోనే స్వాంతన లభిస్తుందని భావిస్తున్నారు. ఎన్నికల వేళ చీప్ లిక్కర్, బ్రాంది, విస్కీ,కల్లు పంపిణీ చేసి ఓటర్లను మత్తులో ముంచేందుకు అభ్యర్థులు సిద్ధమయ్యారు. ఇప్పటికే మందు విక్రయాలు బాగా పెరిగి పల్లెలు మత్తులో జోగుతున్నాయి.పోలీసు యంత్రాంగం దాడులతో 'బెల్టు షాపులకు తాళాలు పడగా,గతంలో ఎన్నడూ లేనంతగా బెల్టు షాపులను నియంత్రించారు. కానీ, దొంగచాటుగా మద్యం అమ్మకాలు సాగుతు న్నాయి. ఓటర్లను మత్తులో ముంచేందుకు అభ్యర్థులు సిద్ధంచేసుకుంటున్నారు.-పైసలతోనే 'పంచాయతీ'రాజకీయాలంటేనే ప్రజాసేవ అనే ధోరణి మారిపోయి...లాభసాటి వ్యాపారంలా పరిణమించాయి. ఎంత వెచ్చించాం. ఎంత సంపాదించామనే వ్యాపార లక్షణం కనిపిస్తుంది. పంచాయతీ ఎన్నికల్లోనూ ఇదే ధోరణి కనిపిస్తుంది. ఓటర్లకు నేరుగా డబ్బు పంపిణీ చేసి ఎన్నికల్లో గెలువాలనేది అభ్యర్థుల లక్ష్యంగా మారింది. నిన్న మొన్నటి వరకు ప్రచారం చేసిన అభ్యర్థులు అసలు కార్యానికి తెరలేపారు. ఓటుకు రూ.500 నుంచి రూ.2,000 పంపిణీ చేసేందుకు డబ్బు సంచులను సిద్ధం చేశారు. రియల్ఎస్టేట్ వ్యాపారులు, కులసంఘాల పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు ఇలా అనేక మంది ఎన్నికల్లో ఉండడంతో డబ్బుకు వెనకాడకుండా వెదజల్లుతున్నారు. ఒక్కో అభ్యర్థి రూ.5 లక్షల నుంచి రూ.కోటి వరకు వెచ్చించేందుకు సిద్ధమయ్యారు.-సొంత ఎజెండాలతో హామీలుపంచాయతీ ఎన్నికల్లో రాజకీయ పార్టీల ఎజెండాలు ఏమీ లేకుండా సొంత ఎజెండాలతో అభ్యర్థులు రంగంలోకి దిగారు. ఊరిలో సొంత ఖర్చులతో ప్యూరీఫైడ్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని, ఉచితంగా మంచినీరు అందిస్తామని, ఊరిలో ఆడపిల్ల పుడితే.. రూ.10వేలు ఫిక్స్డ్ డిపాజిట్, ఊరందరికీ డిష్ బిల్లు లేకుండా ఫ్రీగా టీవీ కనెక్షన్లు, పల్లె దవాఖానా నిర్మిస్తామని, ఇంటింటికీ సీసీ రోడ్డు వేస్తామని సొంత ఎజెండాలతో ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల్లో గెలిస్తే 'మీ సామాజిక వర్గానికి భవనాలను కట్టిస్తాం' అని రకరకాల హామీలిస్తూ ఓటర్లను ప్రభావితం చేసేందుకు నేతలు యథాశక్తిగా ప్రయత్నిస్తున్నారు.-యువ'కుల'కు గాలంవివిధ రకాల కుల సంఘాలు, వృత్తిసంఘాలు, యువజన



సంఘాలకు గాలమేస్తూ హామీలు గుప్పి స్తున్నారు. యువకులకు క్రికెట్ కిట్లు ఇస్తూ, యువజన సంఘాలు 9 కట్టిస్తామని, ఓపెన్ జిమ్ లు నిర్మిస్తామని, కోతులను తరిమేస్తామని, సామాజిక భద్రత కల్పిస్తామని హామీలిస్తున్నారు. యువకులను గోవా లాంటి ప్రాంతాలకు విహార యాత్రలకు తీసుకెళ్తామని చెబుతున్నారు. ఇలా పల్లెల్లో సెల్ ఫోన్ మెస్సేజ్ లు చేస్తున్నారు. 'చెప్పిన పనులు చేయకుంటే చెప్పులు మెడలో వేసుకుంటాం, గాడిద మీద ఊరేగించండి' అని బాండు పేపర్లు రాసిస్తున్నారు.-కాంట్రాక్టు పనులు ఇస్తామని..అనుకూలంగా,అందుబాటులో ఉండే అనుయాయు లకు సీసీ రోడ్డు పనులు కాంట్రాక్టు ఇప్పించి కాసులు దోచిపెడుతామంటూ నేతలు హామీలిస్తున్నారు. ఊరిలో ఏం చేయాలన్నా పంచాయతీ తీర్మానాలు ఇస్తామని చెబుతున్నారు. 'గెలిస్తే చాటుగా మీ అందరికి నేనున్నా' అంటూ అనుచరులకు నమ్మబలుకుతున్నారు. క్షేత్రస్థాయిలో ఓట్లను కొల్లగొట్టేందుకు సిద్ధమవుతున్నారు. అప్పటికప్పుడు సెల్ఫోన్లు కొనిస్తూ, ద్విచక్ర వాహనాలు సమకూర్చుతూ ఎన్నికల ప్రచారానికి యువతరాన్ని వినియోగించుకుంటు న్నారు. 'నేను గెలిస్తే భవిష్యత్ ఉంటుందంటూ ఆశలురేపుతూ బరిలో నిలిచిన అభ్యర్థులు హామీలతో ఎన్నికల కాలాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ పంచభూతాలు ఎన్నికల్ని ఆవహించి ఓటర్లను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

